# మకర రాశి - మాస ఫలాలు

**జనవరి**:– చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కాగలవు. ముఖ్యమైన వ్యవహారాలలో మాత్రం నిదానం అవసరం. ఈ మాసంలో స్త్రీ ద్వారా ధనలాభ సూచనలున్నాయి. ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. మిత్రుల ద్వారా శుభవార్తలు అందుకుంటారు. గతంలోని ఒక సంఘటన గుర్తుకు రాగలదు. రాజకీయ, శాస్త్ర సాంకేతిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పూర్వపు మిత్రులను కలుసుకుంటారు. మాసం ప్రారంభంలో తీర్థయాత్రలు చేస్తారు. ఈ మాసం ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడినా కుటుంబ సమస్యలు తప్పవు. ఎంత కష్టించినా ఫలితం కనిపించదు. సమస్యలు వచ్చి మీద పడినా ఆత్మస్థైర్యంతో అధిగమిస్తారు. సంఘంలో గౌరవానికి లోటు ఉండదు. సోదరులతో వివాదాలు ఏర్పడగలవు. ప్రతి రోజు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం మంచిది. దూరపు బంధువుల నుంచి కొంత ధన లాభం ఉండవచ్చు. అష్టముఖి రుద్రాక్ష ధరించడం వలన మేలు జరుగుతుంది.

**ఫిబ్రవరి**:– ఆర్థిక సమస్యలు పరిష్కారం కాగలవు. ఆరోగ్య సమస్యలు తీరతాయి. రుణాల నుంచి గట్టెక్కుతారు. నూతన కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలుంటాయు. సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. నూతన వస్తువులు, గృహ కొనుగోలు యత్నాలు కొంత వరకు ఫలిస్తాయి. మిత్రుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. దూర ప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు. వివాదాలకు మాత్రం దూరంగా ఉండండి. కళలు, రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహంగా ఉంటుంది. సోదరులతో ఆస్తి వివాదాలు ఏర్పడవచ్చు. ముఖ్యమైన వ్యవహారాలలలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడినా రుణాలు సైతం చేయాల్సి వస్తుంది. మాస ప్రారంభంలో అనుకోని దూరప్రయాణాలు వాహనాలు, వస్తువులు కొంటారు. నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన

MULUGU.COM

**మార్చి**:– నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. నూతన వస్తువులు, వాహనాల కొనుగోలు చేస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. బంధువుల నుంచి శుభవార్తలు అందుతాయి. కీలక విషయాలలో ఆలోచించి ముందుకు సాగండి. కళలు, రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానయోగం, చర్చాగోష్టులలో పాల్గొంటారు. ఒక అవకాశం వెతుక్కుంటూ రాగలదు. భూములు, షేర్ల క్రయా విక్రయాలలో ఆశించిన లాభాలు అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యలు కొన్ని ఈ మాసం పరిష్కారం కాగలవు. కొన్ని ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. ఒక అవకాశం కొద్దిలో తప్పిపోయే సూచనలున్నాయి. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో దీపారాధాన చేయటం మంచిది. సన్నిహితుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. మిత్రులు సైతం శత్రువుగా మారి సమస్యలు సృష్టించవచ్చు.

**ఏప్రిల్**:– ఆరోగ్యపరమైన జాగ్రత్తలు, వైద్య విధానములో నూతన మార్పులు, ఉపయోగము ఉన్న ప్రయాణములు సూచిస్తున్నాయి. ఆర్థికముగా అనుకూలమైన మాసము. చాలా వరకు పాత ఋణములను తీరుస్తారు. పాత బకాయిలు మీకు రావలసినవి.... చేతికి అందుతాయి. నూతనకార్యముల కొరకు అధికారికముగాను, అనధికారికముగాను ఋణములు తప్పవు. ఋణములు–అభివృద్ధి కొరకే! ఆ అభివృద్ధి కంటికి కనిపిస్తుంది. రాజకీయముగా గడ్డు కాలము. ముఖ్య అనుచరులు, ముఖ్యమైన పదవులలోని వారు వారివారి స్థానములను కోల్పోవుట లేదా బలహీన పడుట జరుగుతుంది. జీవిత భాగస్వామి ద్వారా ధన,భూ లాభ సూచనలుంటాయి. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉండగలవు. మాసం ప్రారంభంలో ఆకస్మిక ప్రయాణాలు చేయవలసి

రావచ్చు. మిత్రులను కలుసుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయడం వలన మేలు జరుగుతుంది.

**మే**:- ఆర్థిక లావాదేవీలు ఆశించన రీతిలో చికాకు కలిగిస్తాయి సాంకేతిక విద్యలపై దృష్టి సారిస్తారు. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురుకాగలవు. వాహనం, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్యసమస్యలు ఏర్పడినా అధిగమిస్తారు. ఈమాసం నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. చిన్న నాటి మిత్రులను కలుసుకుని సహాయం పొందుతారు. సోదరుల, సన్నిహితులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ప్రతి రోజు నాగసింధూరం ధరించుట మంచిది. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. కుటుంబ, ఆరోగ్య, సమస్యలు అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. మిత్రులను కలుసుకుని ముఖ్యసమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారం కాగలవు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం వలన వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**జూన్**:- ఈ మాసం ఊహించని విధంగా ధన లాభసూచనలు ఉన్నాయి. తండ్రి లేదా సోదరుల నుండి స్వల్పంగా ఆస్తిదక్కవచ్చు. ప్రతిపనిలోనూ విజయం సాధిస్తారు. మిత్రుల ద్వారా శుభవార్తలు అందుతాయి. దూర ప్రయాణాలలో బంధువులను కలుసుకుని విలాసవంతంగా గడుపుతారు. వృత్తి వ్యాపారాలలో అనుకోని మార్పులు తథ్యం ఆరోగ్య సమస్యలు కూడా తీరి మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ప్రముఖ వ్యక్తి ద్వారా ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు. మిత్రుల కలయికతో విందు, వినోదాలలో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. అనుకోని మార్పులు ఎదురౌతాయి. కుటుంబంలో శుభ కార్యాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సోదరులతో మిత్రులతో వివాదాలు, కలహాలు సంభవం. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన సమస్యలు కొంత పరిష్కారం కాగలవు.

MULUGU.COM

**జూలై**:- మీ శక్తి సామర్థ్యములు, ప్రతిభ,ఆకస్మికముగా చాలా మందికి గుర్తుకొస్తాయి. అన్నీ శుభశకునములే! మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వృత్తి ఉద్యోగ వ్యాపారములలోని స్థితి చెప్పుకో దగిన స్థాయిలో అభివృద్ధి వుంటుంది. వ్యవసాయ సంబంధమైన అన్ని రంగముల వారికి మంచి ఫలితములన ధృవీకరించి చెప్పుటకు గ్రహస్థితి అనుకూలముగా లేదు. విదేశీ విద్యా- ఉద్యోగము-వ్యాపారము, ఎగుమతి దిగుమతులు, కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారములకు అనుకూలము! ఆర్థిక వెసలు బాటు ప్రధాన సమస్య. అయినా స్తంభించిన ధనము లేదా పెట్టుబడి.... కొంత మేరకు చేతికి అందుట ఆరంభమౌతుంది. సరస్వతీ తిలక ధారణమును చేయుట చాలా ఉత్తమము! అమ్మవారికి ఆరావళీ కుంకుమతో ప్రతి నిత్యం అర్చనను చేయండి మంచి జరుగుతుంది.

**ఆగస్టు**:- విశేషించి, వ్యక్తిగత విషయములలో జాగ్రత్తలు అధికమౌతాయి. సంస్థాపరమైన రహస్యములను, కుటుంబ విషయములను, గోప్యముగా ఉంచుటకు జాగ్రత్తలను వహిస్తారు. అంతరంగిక సిబ్బందిని దూరముగా ఉంచుటకు లేదా స్థాన మార్పులను చేయుట జరుగ వచ్చును. సేవకా సిబ్బంది వలన, సహోద్యోగుల వలన... నష్టములు ఏర్పడే సూచనలు ఉన్నాయి. ఇతరులకు మీరు సంజాయిషీలను ఇవ్వవలసి వచ్చుట జరుగుతుంది. సుదూర ప్రాంతములలోని మీ ఆత్మబంధువులు, రక్తసంబంధీకులు, అభివృద్ధిని సాధిస్తారు. మిమ్ములను, ఆర్థికముగా ఆదుకుంటారు. ఇతరులకు సంబంధించిన వస్తువులుగానీ, పత్రములు గానీ, మీ దగ్గర ఉండుట వలన ఇబ్బందులు కలుగవచ్చును. ఎవరినీ నొప్పించకుండా... మీ జాగ్రత్తలను మీరు

వహించండి. వాహనములకు రిపేర్స్, ఆర్థిక చెల్లింపుల బిల్స్ పోవుట, ఇతరుల పొరపాటు సమాచారము వలన అనవసరమైన నోటీస్‌లు వచ్చుట వంటివి జరుగవచ్చును. ఇవన్నీ తాత్కాలికమే.. స్థిరముగా ఆలోచించి, మాట్లాడుట, సమాధానమును చెప్పుట ద్వారా పరిష్కారము అవుతాయి. నిత్యము అష్టమూలికా తైలముతో తెల్ల జిల్లేడు వత్తులతో విశేష దీపారాధనమును చేయుట, రుద్ర కవచ పఠనమును చేయుటవలన చాలా మేలు జరుగుతుంది.

**సెప్టెంబరు**:– ఆర్థికంగా కొంతమేర ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగులకు స్థాన మార్పులు సూచిస్తున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణం, గురువుల బోధనలు, జ్యోతిష్య శాస్త్రం వంటివి మానసిక ధైర్యం కలిగిస్తాయి. అనూహ్యంగా స్థిరాస్తుల ధరలు పెరుగుతాయి. మీ ఆస్తుల సంపూర్ణ వివరాలు మీ సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్త పడతారు. ప్రయాణాలు, రహస్య చర్చలు ఫలిస్తాయి. సుదూర ప్రాంతములలోని మీ ఆత్మ బంధువులు, రక్త సంబధీకులు అభివృద్ధిని సాధిస్తారు. మిమ్ములను ఆర్థికముగా అదుకుంటారు. సరి క్రొత్త వ్యూహములను సిద్ధము చేస్తారు. సర్వరక్షా చూర్ణంతో స్నాన మాచరించి రుద్ర కవచ పఠనము చేయుట వలన మేలు కలుగుతుంది. విశేష దీపారాధనమును చేయుట,రుద్ర కవచ పఠనమును చేయుట వలన చాల మేరు కలుగుతుంది. గ్రహణ సంబంధమైన జాగ్రత్తలు తీసుకోండి. గ్రహణ దోష పరిహార శాంతి చేయించండి. మంచి జరుగుతుంది.

**అక్టోబరు** :– మీ నేర్పునకు, ఓర్పునకు, " పరీక్షా కాలము" చెప్ప దగిన కాలమిది మంచి పనులకు సైతము, విమర్శలు, ఆత్మీయ వర్గము శత్రుత్వమును వహించుట, పరులు మీరు చేసిన మేలును మరచి, మిమ్ములను శత్రువులుగా భావించట మీ వ శత్రు వర్గమునకు వారు సహాయ పడుటను సాధారణమైన అంశములుగానే భావించండి వృత్తి, ఉద్యోగముల పరముగా శ్రమ అధికము అవుతుంది. మానవత్వము లేని మనుషులు దయలేని నీచులు అడుగడుకీ ఎదురైనా మీరు ధైర్యమును వహించండి.మీ ప్రాధాన్యతను తగ్గించే యత్నములు, స్వల్పముగా ఫలిస్తాయి.వివాదాస్పద వ్యవహారములు ప్రతికూలము కాకుండా వాయిదా పడుట జరుగుతుంది. కుటుంబ శాంతి, శారీరక అసౌకర్యము, పెద్దగా ఉపయోగము లేని ప్రయాణములును సంభవము దీర్ఘకాలిక శత్రువులు, నిత్యము, అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట మంచిది.

**నవంబరు**:– రాబోయే రోజులను దృష్టిలోనుంచుకొని, కొంతమంది సందర్భానుసారముగా మీ లాభములలోనూ, కీర్తి ప్రతిష్ఠలలోనూ భాగము కొరకు యత్నించే ప్రయత్నములు జరుగుతాయి. " న్యాయము" అనిపిస్తే మీరు నేరుగానే సహాయ పడవచ్చును. " మీ అజాగ్రత్తను ఉపయోగించుకున్నాము". అన్న అసంతృప్తిని ఇతరులకు కలిగించుట మంచిది కాదు. జాగ్రత్తను వహించి, ధర్మపక్షమున నిలబడండి! సామూహిక న్యాయము కొరకు మీరు చేసే యత్నముల వలన.... వ్యక్తిగతముగా ఇబ్బంది పడతారు. ఇతర ప్రాంతములలో అదృష్టము కలిసి వచ్చుట, అదృష్ట దేవత ఇంటి తలుపులు తట్టుట జరుగుతుంది. మీ మీద క్షక్ష్య సాధింపు అవకాశములకు వేదికలు, మీ ప్రత్యర్థులకు కరువౌతారు. గృహ సంబంధమైన విషయములు ఆర్థికముగా సంతృప్తిని కలిగిస్తాయి. నిత్యము సరస్వతి తిలకం ధరించండి. విద్యార్థిని, విద్యార్థులకు అనుకూలమైన కాలం.

**డిశంబరు**:– అత్యంత అనుకూల వాతావరణములో ప్రతి పనిలోనూ ఉత్సాహముగా ముందుకు వెళ్ళగలుగుతారు. అదృష్టమునకు చాలా దగ్గరగానే రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణ అనుకూలఫలితములు చేతికి అందుటకు.... ఏదో ఒక ఆటంకము కలుగుతుంది. స్థిరాస్తి వ్యవహారములు మాత్రము ఓ పరిష్కార దిశకు దగ్గరగానే చేరుకుంటాయి. నిర్మాణపు పనులు సంతృప్తికరముగా తోచవు. నిర్మాణ విషయములలో నాణ్యతను పరిశీలించుకోవాలి. కుటుంబ అభివృద్ధి అన్ని విధముల బాగుంటుంది. సంతానము వలన ప్రతిష్ఠ

MULUGU.COM

పెరుగుతుంది. ఖర్చు అధికము అవుతుంది. మీరు పొందలేని కొన్ని సౌఖ్యములను, సాధించలేని కొన్ని పనులను మీ వారు సాధించుట సంతోషమును కలిగిస్తుంది. ఉద్యోగములో స్థానము పదిలము అవుతుంది. మీ అధికార పరిధి, బాధ్యతలు పెరుగుతాయి. వాతావరణ సంబంధితముగా ప్రయాసకు లోను కావచ్చును. ముఖ్య కార్యక్రమములు వాయిదా పడవు. కొన్ని చర్చలు, సంభాషణలు వాయిదా పడవు. కొన్ని చర్చలు, సంభాషణలు వాయిదా పడతాయి. ఇష్టము లేని ప్రయాణమును పూర్తి చేసి మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరును గడిస్తారు. నిత్యము అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట వలన మంచి జరుగుతుంది.

MULUGU.COM